## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ పి.నవీన్ రావు

## రిట్ పిటిషన్ సంఖ్య.1992/2011

**ఉత్తర్వు:-**

ఆ సమయములో, పిటిషనర్ అప్పర్ డివిజన్ క్లార్క్ (యు.డి.సి.)గా పని చేయుచున్నాడు. అతడు యుడిసిగా పనిచేయుచున్నపుడు అతడు నిర్వర్తించిన కొన్ని అక్రమములు గుర్తించబడినందున, అతనిని తేది.01-11-2007 నాడు ఉద్యోగము నుండి కొంతకాలము తొలగించిరి. తేది.11-11-2008 నాడు ఆరు ఆరోపణలతో కూడిన చార్జ్ మెమోను జారీ చేసిరి. పిటిషనర్ కు వ్యతిరేకముగా చేసిన ఆరోపణల గూర్చి విచారణ జరపబడెను. తేది.14-09-2019 న విచారణాధికారి, అట్టి ఆరోపణలు నిరూపించబడినదని నివేదిక సమర్పించెను. షోకాశ్ నోటీసుకు పిటిషనర్ ఇచ్చిన వివరణను పరిగణించి మరియు విచారణా వివరణను పరిగణించి మరియు విచారణా నివేదికలోని విషయాల ఆధారముగా తేది.03-12-2010 నాడు, ఉద్యోగము నుండి తొలగించుచూ తుది ఉత్తర్వులు జారీ చేసిరి. మరియు రూ.7,57,430/- తిరిగి చెల్లించవలెనని శిక్షవిధించిరి, అట్టి ఉత్తర్వును సవాలు చేస్తూ, ఈ రిట్ పిటిషన్ ను దాఖలు చేసిరి.

**2.** పిటిషనర్ తరపు న్యాయవాది యొక్కయూ, ప్రతివాదుల తరపు స్టాండింగ్ కౌన్సిల్ యొక్కయు వాదనలు వింటిని.

**3.** పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలో, ఎంక్వైవాయిరీ అధికారి యొక్క పరిశోధన రికార్డులో గల సాక్ష్యాధారాల మీద ఆధారపడినది కాదని, చార్జ్ షీట్లో ఇవ్వబడిన ఆరోపణలనే చూచి, అట్టి ఆరోపణలు నిరూపించబడినవని తేలికగా తీర్మానించెను. మరియు తన పరిశీలనలను బలపర్చుటకు ఎటువంటి కారణములను చూపలేదని పేర్కొనెను. న్యాయవాది గారు తన వాదనను కొనసాగిస్తూ, ఎంక్వైరీ అధికారి నకిలీ చలాన్లగా ఆరోపించబడిన వాటిని చూపించవలెనని పిటిషనర్ యొక్క విన్నపమును

అంగీకరించలేదనియూ, మరియు అట్టి నకిలీ చాలాన్లను అసలైన చలాన్లతో సరిపోల్చలేదని తెలిపెను. దాస్తురీని గుర్తించుటకు అసలైన చాలన్లను చూపించుట అవసరమని తెలిపెను. అక్రమ వినియోగము చేసిన మిగతా ఉద్యోగుల బయానాలను ఎంక్వైరీ అధికారి నమ్మోననియూ, పిటిషనర్ యొక్క బయానాను విశ్వసించలేదనియూ పిటిషనర్ ను పై అధికారుల చేతులలో బలి పశువును చేసెనని న్యాయవాది వాదించెను. 50% శాతము అక్రమ వినియోగముపైకమును పిటిషనర్ పైన మాత్రమే విధించుట వలన మిగతా ఉద్యోగులు కూడా బాధ్యులని తెలియుచున్నదనెను/అయినను వారికి ఏ శిక్ష విధిచకుండా, పిటిషనర్ మాత్రమే పరిహారము చెల్లించబద్దునిగా చేసిరి.

అందువలన శిక్షను కొందరికే విధించుట చట్టరీత్యా నేరమని న్యాయవాది మనవి చేసెను.తన వాదనకు మద్దతుగా, కె.సుఖీందర్ రెడ్డి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కేసులో అత్యున్నత న్యాయస్థానము వారిచ్చిన తీర్పుపై ఆధారపడెను. ఇంకనూ షోకాజ్ నోటీసుకు జవాబుగా ఇచ్చిన వివరణను పట్టించుకోకుండా, ఎంక్వైరీ అధికారి ఒక యాంత్రికమైన ఉత్తర్వును జారీ చేసెను.

**4.** ప్రతివాదుల తరపు స్టాడింగ్ కౌన్సిల్ తన వాదనలో ఈ విధముగా తెలిపెను. ఆక్షేపిత శిక్ష, అవసరమైన విధి విధానాలను అనుసరించిన తరువాతనే విధించబడే ననియూ, సాక్షులందరూ పరీక్షించబడిరనియూ, రికార్డులో గల మెటీరియల్ ను పూర్తిగా పరిశీలించి, సమగ్ర విచారణ జరిపిన తరువాతనే తన పరిశీలనలను విచారణాధికారి రికార్డు చేసెనని తెలిపెను. సాక్ష్యుల వాంగ్మూలములను సూచించుచూ, స్టాండింగ్ కౌన్సిల్ మనవి చేసినదేమనగా, సాక్షులెప్పుడూ పిటిషనర్ ను రికార్డ్స్ తప్పుగా నిరూపించమని గానీ, ఉద్యోగుల ఖాతాల నుండి నేరుగా పైకమును ఆదాయ పన్ను ఖాతాకు మరియు వృత్తిపరమైన ఖాతాకు చెల్లించుటకు బదులు ఉద్యోగుల ఖాతాల నుండి సొమ్మును స్వయంగా తీయమని చెప్పలేదని సాక్షులు రూఢిగా తెలిపిరి.తన వాదన కొనసాగించుచూ

మనవి చేసినదేమనగా అక్రమములు జరుగుటకు బాధ్యులైనందరి వ్యక్తులకు వ్యతిరేకముగా విచారణ జరిపి, శిక్షలు విధించబడేనని రికార్డులోని మెటీరీయల్ స్పష్టముగా విశదపర్చుచున్నది కౌంటర్ అఫిడవిట్ లోని పేరా సంఖ్యలు 5 నుండి 7 లోని అంశములను సూచించుచూ స్టాండింగ్ కౌన్సిల్, తక్కిన అధికారులు, ఎవరైతే అట్టి అక్రమ విషయాలను జరిగించినట్లుగా కనిపెట్టబడిరో వారికి కూడా శిక్ష పడినదని తెలిపెను.పిటిషనర్ అట్టి అక్రమములు జరిగించిన వారిలో ముఖ్యడని అందువలననే అతి కఠినమైన శిక్షయైన ఉద్యోగము నుండి తొలగింపు మరియు నష్టము జరిగిన సొమ్ములోని 50% శాతమును తిరిగి చెల్లించాలని అతనికి శిక్ష విధించిరని తెల్పెను.

**5.** వాంగ్మూలములను పరిశీలించగా, సాక్షులందరూ పిటిషనరునే వేలెత్తి చూపించిరని స్పష్టముగా తెలియచున్నది.ఏవిధముగా సొమ్మును తీసెనో, మరియు అట్టి సొమ్మును సంబంధిత ఖాతాలకు ఎందుకు జమచేయ లేదో అన్న విషయ నిర్దారణ చేయలేదని పేర్కొనెను.

విచారణాధికారి నివేదికను చూచినపుడు, విచారణాధికారి సాక్షుల వాంగ్మూలములను విశ్లేషించెననియూ, రికార్డులోని మెటీరియల్ ను పరిగణించిన పిదప పిటిషనర్ నేరస్తుడని రూఢిగా, తీర్మానించి, తన నివేదికను రికార్డు చేసెనుని తెలిపెను.విచారణాధికారి తీర్మానము ఈ క్రింది విధముగానున్నది:

" .... అయిననూ, శ్రీపాత్రుడు శ్రీ.ఎస్.రవికుమార్, ఎల్.డి.సి. మరియు శ్రీ జె.సూరి బాబు, యు.డి.సి. అనువారు అసలైన దొషులని తను చెప్పిన సంగతిని నిరూపించలేక పోయెను. పైన తెలిపిన దానిని బట్టి శ్రీ ఏం.వి.ఎస్. ప్రాతుడు, యు.డి.సి., మరియు సి&ఓ డివిజన్, పాడేరులోని డబ్బు విభాగమునకు ఇన్ చార్జ్ గా ఉండి, స్వంత చెక్కులు/చెక్కులు ద్వారా ఎస్.బి.ఐ./బాకూరు నుండి పైకమును తీసి/తీయించి, దానిని సి&ఓ విభాగము, పాడేరుకుసంబంధించిన వృత్తి పన్ను, ఆదాయపన్ను మరియు ఇ.పి.ఎఫ్లకు జమ చేసినట్లుగా

వ్రాయించి, దుర్వినియోగము చేసెనని విదితమగుచున్నది. అతని తప్పును కప్పి పుచ్చుకొనుటకు ఓచర్లు సృష్టించి, వాటిని కేష్ పుస్తకములో చేర్చి, పర్యవేక్షణాధికార్లు (సూపర్ వైజరీ ఆఫీసర్లు) చేత సంతకములు చేయించెను. ”

**6.** సంబంధిత ఖాతాకు డి.డి.యొక్క పైకమును చెల్లించుటకు బదులు తప్పుడు డి.డి.ని తీసుకొని, అతడే ఆ సొమ్మును తీసుకొనుట వలన అట్టి చర్యకు యుడిసి భాద్యుడని తీర్మానించెను.ఇంకను ఈ విధముగా నిర్ణాయించెను:

“..... బేంకింగ్ విధానమును బట్టి, జారీ చేయబడిన చెక్కు, జారీ చేయబడిన తేదీ నుండి 6 నెలలు సాధికారత కలిగి ఉండును. అయిననూ, మురిగిపోయిన చెక్కులు సంబంధిత బెంకు అధికారుల ద్వారా, ఆ చెక్కుపై పైకము చెల్లించబడలేదని సర్టిఫికెట్టు పొందితే, అవి చెల్లుబడి కావచ్చని ఒక ఆమోద యోగ్య పద్ధతి కలదు.ప్రస్తుత కేసులో పైన తెల్పినట్టి పద్ధతిని అనుసరించలేదు.....”

**7.** అందువలన విచారణాధికారి స్వంతముగా పరిశోధనలను రికార్డు చేయలేదనియూ, యాంత్రికముగా వాంగ్మూలములను స్వీకరించెనని చెప్పుట తగదు.

**8.** అవసరమైన విధానమును అనుసరించేననియూ, పిటిషనర్ కు కావలసినంత అవకాశమును ఇచ్చిన త్వరాతనే, శిక్ష విధింపబడేనని రికార్డును పరిశీలించినచో తెలియును.పిటిషనర్ పెద్ద మొత్తమును దుర్వినియోగము చేయుటలో బాధ్యుడని రికార్డు వెల్లడి చేయును. ఆవిధముగా, శిక్షను సక్రమము గానూ, సమానము గానూ, విధించలేదని చెప్పతగదు.స్టాండింగ్ కౌన్సిల్ గారు పేర్కొన్న విధముగా, అదే స్థితిలోనున్న మిగిల్కిన వారందరికీ కూడా తగిన శిక్షను విధించిరి.

అందువలన పిటిషనరుకు మాత్రమే శిక్ష విధించబడేనని వాదించుట సరికాదు.కాబట్టి, పిటిషనరును వేరే విధముగా దృష్టించేరని చెప్పుట తగదు.అందుచేత భారత

రాజ్యాంగములోని ఆర్టికల్ 226 క్రింద జ్యుడీషియల్ రివ్యూ అధికారము నుపయోగించి ఆక్షేపించబడిన ఉత్తర్వులో జోక్యము చేసికొనుటకు నాకు అట్టి ఉత్తర్వులో ఎలాంటి తప్పు కనబడలేదు.

**9.** ఆ ప్రకారము, పిటిషన్ కొట్టివేయబడెను.ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు. ఇతరత్రా పిటిషన్లు ఏమైనా ఈ రిట్ పిటిషన్ లో ఉంటే, అవి కూడా ముగించ వేయబడెను.

_ _ _ _ _ _ _ _ _ _ _

పి.నవీన్ రావు, న్యాయమూర్తి

తేదీః 20.07.2016

---

[1] (1999) 6 ఎస్సిసి 257